


Lokal App
MADE IN INDIA
Download now from Google Play
One-stop solution for all your local needs.

దేశభక్తి ఆత్మవిశ్వాసంతో ఎన్. సి. సి క్యాడెట్లు దూసుకెళ్తున్నారు. నాయకత్వ లక్షణాలను క్రమశిక్షణతో నేర్చుకుంటూ మంచి వ్యక్తిత్వాన్ని పెంపొందించుకుంటున్నారు. ఒకవైపు సమాజ శ్రేయస్సుకు పాటు పడుతున్న మరొక వైపు సైన్యం లో చేరి దేశానికి సేవలు అందిస్తాం అంటున్నారు.

ఉయ్యూరు ఏ. జి అండ్ ఎస్. జి సిద్ధార్థ కళాశాలలో ఆంధ్ర బెటాలియన్ ఆధ్వర్యంలో కేడర్ క్యాంప్ సోమవారం ముగిసింది. ఈ క్యాంప్ లో యన్. సి. సి క్యాడెట్లు ఆర్మీ లో ఉపయోగించే ఆయుధాలు గురించి మరియు డ్రిల్ యొక్క ప్రాముఖ్యత నేర్చుకున్నారు.
క్యాడెడ్ లకు క్రమశిక్షణ చాలా ముఖ్యం.

ఈ క్యాంప్ లో యుద్ధం జరిగే సమయంలో సైనికులు ఆయుధాలను ఏ విధంగా ఉపయోగిస్తారో తెలియజేసారు.

సైన్యంలో చేరాలనుకునే వాళ్ళకి యన్. సి. సి ఎంతగానో ఉపయోగపడుతుంది -కమాండింగ్ ఆఫీస్ L. T కల్నల్ రాకేష్ యాదవ్ క్యాడెడ్ లని ఉద్దేశించి మాట్లాడారు. యన్. సి. సి లో క్రమశిక్షణ, జాతీయ సమైక్యత అలవాటుపడుతుందని మరియు యన్. సి. సి క్యాడెడ్ లకు ఉద్యోగాలలో ప్రత్యేకమైన ప్రాధాన్యత ఉంటుందని కళాశాల ప్రిన్సిపాల్ కె. సత్యనారాయణ అన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల డైరెక్టర్ జి. జె. పి వినయ్ కుమార్ మరియు యన్. సి. సి ఆఫీసర్ పి. శ్రీరామ్ తేజ పాల్గొన్నారు.

Dasari Nataraju
21 డిసెం
70 వీక్షించారు

## ఎన్‌సీసీ శిబిరం



గౌరవ వందన కృత్యాన్ని ప్రదర్శిస్తున్న ఎన్‌సీసీ క్యాడెట్లు

ఎన్‌సీసీతో నాయకత్వ లక్షణాలతో పాటు సామాజిక స్పృహ, సేవాతత్పరత, క్రమశిక్షణ, జాతీయతాభావం అలవడుతాయని 17ఏ ఆంధ్రా బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ ఎల్.టి.కల్నల్ రాకేష్ యాదవ్ అన్నారు. స్థానిక ఏజీఎస్‌జీఎస్ కళాశాలలో వారం రోజులుగా జరుగుతున్న 17ఏ ఆంధ్రా బెటాలియన్ కేడర్ శిబిరం ముగిసింది. ఈ సందర్భంగా ఆయన సందేశమిచ్చారు. కళాశాల ప్రిన్సిపల్ కె.సత్యనారాయణ, జూనియర్ కళాశాల డైరెక్టరు వినయ్‌కుమార్, ఎన్‌సీసీ అధికారి శ్రీరామ్‌తేజలు పాల్గొన్నారు. **- న్యూస్‌టుడే, ఉయ్యూరు**

కృష్ణా విశ్వవిద్యాలయం ...
సెక్రటరీ ఎన్.ఉషా ఈ పోటీలకు హాజరవుతారని తెలిపారు.

## ముగిసిన ఎన్‌సీసీ క్యాడెట్ క్యాంప్



రైఫిల్ వినియోగంపై ఎన్‌సీసీ క్యాడెట్లకు అవగాహన కల్పిస్తున్న కల్నల్ రాకేష్ యాదవ్

ఉయ్యూరు, డిసెంబరు 20 : ఏజీ అండ్‌ఎస్‌జీఎస్ కళాశాలలో ఈనెల 13 నుంచి జరుగుతున్న 17వ ఆంధ్రా బెటాలియన్ ఎన్‌సీసీ క్యాడర్ క్యాంప్ ఆదివారం ముగిసింది. సోమవారం ఏర్పాటు చేసిన ముగింపు కార్యక్రమంలో బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కల్నల్ రాకేష్‌యాదవ్ క్యాడెట్లనుద్దేశించి మాట్లాడారు. క్యాడెట్లకు క్రమశిక్షణకు అవసరమని జాతీయ సమైక్యత, సేవాభావం ఎన్‌సీసీతో అలవడుతుందన్నారు. యుద్ధ సమయంలో ఆయుధాలు ఉపయోగించడం, డ్రిల్ వంటి కార్యక్రమాలతో క్యాంప్ సమయంలో అవగాహన కల్పించారు. సైన్యంలో చేరేవారికి ఎన్‌సీసీ ఎంతగానో ఉపయోగపడుతుందని కళాశాల ప్రిన్సిపాల్ కె.సత్యనారాయణ అన్నారు. జూనియర్ కళాశాల డైరెక్టర్ వినయ్‌కుమార్, ఎన్‌సీసీ ఆఫీసర్ పి.శ్రీరామ్‌తేజ ముగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు.